సాక్షి

# తెలంగాణ రహదారుల ప్రాజెక్టుల్ని వేగవంతం చేయండి

## నితిన్ గడ్కరీని కోరిన కిషన్ రెడ్డి



సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో ఇప్పటికే చేపట్టిన వివిధ జాతీయ రహదారుల ప్రాజెక్టులతోపాటు ప్రతిష్టాత్మకమైన రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) పనులను వేగవంతం చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఢిల్లీలో బుధవారం నితిన్ గడ్కరీతో భేటీ అయిన కిషన్‌రెడ్డి తెలంగాణలో జాతీయ రహదారుల ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. కాగా, తన విజ్ఞప్తికి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని...ప్రాజెక్టుల పురోగతిపై అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారని కిషన్‌రెడ్డి మీడియాకు తెలిపారు.

Date: 05/01/2023, Edition: Hyderabad (Hyderabad), Page: 2
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# ఆర్ఆర్ఆర్ పనులపై గడ్కరీతో కిషన్‌రెడ్డి భేటీ

ఈనాడు, దిల్లీ: హైదరాబాద్ చుట్టూ నిర్మిస్తున్న ప్రాంతీయ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) పనులు వేగవంతం చేయాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని బుధవారం ఆయన కలిశారు. రాష్ట్రంలో వివిధ దశల్లో ఉన్న పలు జాతీయ రహదారులపై గడ్కరీతో కిషన్‌రెడ్డి చర్చించారు. తన విజ్ఞప్తికి గడ్కరీ సానుకూలంగా స్పందించారని కిషన్‌రెడ్డి తెలిపారు.

Date : 05/01/2023 EditionName : GREATER HYDERABAD PageNo :

ఆంధ్రప్రభ
www.prabhanews.com Journalism first!





# తెలంగాణ రోడ్డు ప్రాజెక్టులను వేగవంతం చేయండి

## గడ్కరీని కోరిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ:** తెలంగాణలో రోడ్డు ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి కోరారు. జాతీయ రహదారుల ప్రాజెక్టుల పురోగతిపై చర్చించేందుకు బుధవారం ఆయనతో సమావేశమయ్యారు. తెలంగాణలో ఇప్పటికే అమల్లో ఉన్న వివిధ జాతీయ రహదారుల ప్రాజెక్టులతోపాటు ప్రతిష్ఠాత్మకమైన రీజనల్ రింగ్ రోడ్ (ఆర్.ఆర్.ఆర్) ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కోరారు. దీంతోపాటుగా రాష్ట్రానికి సంబంధించిన ఇతర జాతీయ రహదారుల ప్రాజెక్టుల గురించి కూడా చర్చించారు. కిషన్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్టు తెలిసింది. ప్రాజెక్టుల పురోగతిపై అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీచేశారని కిషన్ రెడ్డి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

చావులు, ఆత్మహత్యలు, అంబలి కేంద్రాల తెలంగాణ.. ఇప్పుడు పక్క రాష్ట్రాలకు బియ్యం ఇచ్చే స్థాయికి ఎదిగిందన్నారు. 9 మంది జిల్లా వ్యవసాయ ఆఫీసర్లున్న చోట.. 32 మంది పనిచే సేందుకు అవకాశం ఇచ్చామని తెలిపారు. వేల కోతవేసిందని మండిపడ్డారు. కార్పోరేట్ల అప్పుల ను మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. రైతుల అప్పు లను ఎందుకు మాఫీ చేయట్లేదని ప్రశ్నించారు. అగ్రికల్చర్ ఉద్యోగుల ప్రమోషన్లకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

# రాష్ట్ర రోడ్డు ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచండి

## కేంద్ర మంత్రి గడ్కరీకి కిషన్ రెడ్డి వినతి




**న్యూఢిల్లీ, వెలుగు :** తెలంగాణలో జరుగుతున్న వివిధ నేషనల్ హైవే ప్రాజెక్టులు, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని కేంద్ర రోడ్డు, రవాణా, హైవే శాఖల మంత్రి నితిన్ గడ్కరీకి ఈశాన్య ప్రాంతాల పర్యాటక మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఢిల్లీలో గడ్కరీతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణలో నేషనల్ హైవే ప్రాజెక్టు పనుల పురోగతిపై చర్చించారు. తమ విజ్ఞప్తి కి గడ్కరీ సానుకూలంగా స్పందించారని కిషన్ రెడ్డి మీడియాకు ఓ ప్రకటనలో వెల్లడించారు.

**జీ-20 సమావేశాల సన్నద్ధతపై కిషన్ సమీక్ష**

జీ20 సమావేశాల సన్నద్ధతపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన పరిధిలోని సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్ లో జీ20 షెర్పా అమితాబ్ కాంత్, జీ20 సెక్రటేరియట్ అధికారులు, మూడు మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల వద్ద చేపట్టనున్న కార్యక్రమాల నిర్వహణ, తదితర అంశాలకు సంబంధించి అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా జీ20 సమావేశాల మొదటి విడత కార్యక్రమాలు జరుగుతున్న ఈశాన్య రాష్ట్రాల్లో ఈ దిశగా చేపడుతున్న ఏర్పాట్లపై కూడా అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాల్లో పర్యాటకం, అక్కడి సాంస్కృతిక వైవిధ్యతకు అవసరమైన గుర్తింపును అందించేందుకు జీ20 సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కిషన్ రెడ్డి సూచించారు.

## క్లుప్తంగా...

### తెలంగాణ రహదారుల ప్రాజెక్టుల్ని
# వేగవంతం చేయండి
### నితిన్ గడ్కరీని కోరిన కిషన్ రెడ్డి



సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో ఇప్పటికే చేపట్టిన వివిధ జాతీయ రహదారుల ప్రాజెక్టులతోపాటు ప్రతిష్ఠాత్మకమైన రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) పనులను వేగవంతం చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఢిల్లీలో బుధవారం నితిన్ గడ్కరీతో భేటీ అయిన కిషన్‌రెడ్డి తెలంగాణలో జాతీయ రహదారుల ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. కాగా, తన విజ్ఞప్తికి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని...ప్రాజెక్టుల పురోగతిపై అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారని కిషన్‌రెడ్డి మీడియాకు తెలిపారు.



సాక్షి
రా
పేర
తల
టల
చిం
ఆయ
వర
తమ
లేక,
చెపా
సీసీ